# మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి గణేటు సహాయం చేసిన మాజీ ఎంపీ టీ సి, స్వప్న చందుయాదవ్ 5వ వార్డు సభ్యుడు కారే రాజు యాదవ్





**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
ఫరూక్ నగర్ మండల్ దూసకల్ గ్రామనికి చెందిన నాగులపల్లి పక్కిరయ్య గత ఆరు నెలలుగా అనారోగ్యం తో బాధ పడుతూ మరణించాడు భార్య జయమ్మ కుమార్తె సంతోష అనాధగా మిగిలిపోయారు. వారి భార్య జయమ్మ తన కుమార్తె సంతోష నివాసం ఉండటానికి ఇల్లు లేకపోవడంతో వారికి ప్రభుత్వం నుంచి ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది. అయితే,ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించే స్థోమత లేకపోవడంతో జయమ్మ తన కుమార్తె ఇద్దరు ప్రస్తుతం వాలు ఒక గుడిసెలో నివశిస్తున్నారు. వారు ఉన్న పరిస్థితిని చూసి మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి జన్మదినం సందర్భంగా మాజీ ఎంపీ టీ సి,స్వప్న చందుయాదవ్, 5వ వార్డు సభ్యుడు కారే రాజు యాదవ్,వాళ్ళకి ఇల్లు కట్టుకోవడానికి గ్రానైటు(గణేటు) సహాయం అందించారు అలాగే వారు మాట్లాడుతూ, ఇలాంటి దీన స్థితిలో ఉన్న వారికి సహాయం చేయడానికి ముందుకు వచ్చి ఇలాంటి వారికీ సహాయం అందించి తోడుగా సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ స్వప్నచందు యాదవ్,5వ వార్డు సభ్యుడు కారే రాజు యాదవ్ కలిసి బాధిత కుటుంబానికి సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,సేవ స్ఫూర్తితో ప్రజలకు అండగా నిలవడం గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు అవసరమైన సహాయం చేయడం సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సహాయం అందడంతో బాధిత కుటుంబ సభ్యులు మాజీ ఎంపీటీసీ స్వప్న చందు యాదవ్, 5వ వార్డు సభ్యుడు కారే రాజు యాదవ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులు సోషల్ మీడియా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

## విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీ, డ్రగ్స్ పై అవగాహన సదస్సు..






**శంషాబాద్, (ప్రజావినికిడి):**
విద్యార్థులు సోషల్ మీడియా, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏబీవీపీ సెంట్రల్ వర్కింగ్ కాపీ కమిటీ సభ్యుడు సందీప్ అన్నారు.డ్రగ్స్‌కు దూరంగా ఉండి చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని శంషాబాద్ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి పిలుపునిచ్చారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) శంషాబాద్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ విద్యార్థి దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శంషాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ సెక్యూరిటీ, మాదకద్రవ్యాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించబడిందివిద్యార్థుల్లో సామాజిక బాధ్యత,సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహనతో పాటు మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై విద్యార్థులకు చైతన్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు.ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ, నేటి యువత దేశ భవిష్యత్తుకు బలమైన పునాది అని అన్నారు. విద్యార్థులు సోషల్ మీడియా, డిజిటల్ వేదికలను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని,సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాలు యువత జీవితాలను నాశనం చేస్తాయని, అలాంటి వ్యసనాలకు దూరంగా ఉంటూ విద్య,వ్యక్తిత్వ వికాసం,దేశసేవ లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల హక్కులు, నాణ్యమైన విద్య, సమాజ నిర్మాణం కోసం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నిరంతరం పోరాడుతోందని, విద్యార్థుల్లో జాతీయత, సేవాభావం, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి పాల్గొని మాట్లాడుతూ, సైబర్ నేరాల నుంచి ఎలా రక్షించుకోవాలి, వ్యక్తిగత సమాచారం, ఓటీపీలు,బ్యాంకు వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని విద్యార్థులకు సూచించారు. అలాగే డ్రగ్స్‌కు దూరంగా ఉండి చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు విద్యతో పాటు సామాజిక అవగాహన కూడా ఎంతో అవసరమని, ఏబీవీపీ చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని అభినందించారు.ఈ కార్యక్రమంలో నగర సంఘటన కార్యదర్శి పరుశురాం,నగర కార్యదర్శి బత్తుల భరత్,నగర కార్యకర్తలు దక్ష్, తిరుపతి, మనీష్,వేణు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ వీడి సిపిఐ లోకి చేరికలు..

## సిపిఐ మండల కార్యదర్శి నరగిరి సమక్షంలో 50 మంది సిపిఐ లో చేరిక..




శంషాబాద్, (ప్రజావినికిడి): జూలై 7,
భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ వ్యాపితంగా నిర్వహిస్తున్న ప్రజా పోరాటాలను గుర్తించి రంగారెడ్డి జిల్లాలో నిర్వహిస్తున్న ఉద్యమాలను చూసి ఆకర్షించబడి బిఆర్ఎస్ మరియు ఇతర ప్రజా సంఘాల నుండి మంగళవారం 50 మంది నాయకులు సిపిఐ పార్టీ మండల కార్యదర్శి నర్రగిరి సమక్షంలో చేరారు.వారికి సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి ఎర్ర కండువా కప్పి సిపిఐ పార్టీలోకి ఆహ్వానించారు. రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ కేంద్రంలోని,ప్రకాష్ నగర్ కాలనీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ మరియు ఇతర సంఘాలకు చెందిన దండి రవికుమార్, గోపాల్ తోపాటు 50 మంది సీపీఐ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నర్రగిరి మాట్లాడుతూ, భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నిరంతరం పేద ప్రజల సమస్యల పై పోరాటాలు నిర్వహిస్తుందన్నారు.పేద ప్రజలు బ్రతకడానికి నివసించడానికి ఇండ్లు లేని వారికి 60 గజాల ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ఇండ్ల స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్ల పేరుమీద ప్రభుత్వం గుర్తించి ఐదు లక్షల రూపాయలు వారికి ఇండ్లు నిర్మించుకోవడానికి ఇవ్వాలని,అనేక సమస్యల మీద పోరాడుతున్న పేద ప్రజలకు దిక్కు ఎర్రజెండా అన్నారు.

శంషాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ భూములను గుర్తించి రాబోయే కాలంలో ఇండ్లు లేని పేద ప్రజలకు ఇండ్ల స్థలాల కోసం భూ పోరాటాలు నిర్వహిస్తామని నర్రగిరి తెలిపారు. పార్టీలో చేరిన శివ యాదవ్,నరేష్ యాదవ్, బాలస్వామి, వెంకటయ్య, మహేష్, జంగయ్య, యాదగిరి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పై షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

## పోలీసులకు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నలమోని శ్రీధర్




**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పై షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో సీతారాంను పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నలమోని శ్రీధర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పై లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం,గిరిజన రాష్ట్ర నాయకులు రఘునాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, శ్రీశైలం గౌడ్,దాకం మనీష్,ముబారక్ అలీ ఖాన్,బాలు నాయక్,రోమియో రమేష్,నాని, లింగాడిగూడ ఉప సర్పంచ్ అశోక్, అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు.ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మంగళవారం షాద్ నగర్ చౌరస్తాలో సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఆందోళన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం రాళ్లతో బట్టలు ఊడదీసి కొట్టి చంపాలని ప్రజలను ఇతరులను రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం శాంతి భద్రతలకు వివాదం కల్పించేలా ఉన్న అతని చర్యలపై పోలీసులు కేసులో నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని కోరారు. శాంతియుత వాతావరణం లో ఉన్న ఈ ప్రాంతాన్ని తన మాటలు ప్రసంగాలతో రెచ్చగొడుతూ సాక్షాత్తు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నే చంపాలని టార్గెట్ గా పెట్టుకుని రెచ్చగొట్టిన తీరు అప్రజా స్వామీ కమని ఇలాంటి చర్యలు రాజకీయాల్లో సరికాని వారు అని పేర్కొన్నారు. వివాదాస్పద వ్యాఖ్యలతో అందరినీ రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతూ, ఎమ్మెల్యే శంకర్ విషయంలో వ్యవహరించిన తీరు ఆక్షేపనియమని దీని ద్వారా కాంగ్రెస్ పార్టీలో కలవరం మొదలైందని కార్యకర్తల మనోభావాలు దెబ్బతిన్నాయని శాంతి భద్రతలకు విఘాతం కల్పించే వ్యాఖ్యలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్య తీసుకోవాలని కోరారు.ఈ విషయమై స్థానిక సీఐ సీతారాంను వివరణ అడుగగా ఫిర్యాదు అందిందని ఆయన స్పష్టం చేశారు.

# దూసకల్ ముద్దు బిడ్డ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు..

## ప్రతి ఒక్కరికి అండగా నిలిచేవాడు మా ప్రతాప్ అన్న..



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
ఫరూక్ నగర్ మండలం దూసకల్ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించిన మాజీ సర్పంచ్ జగదీష్,చెగురి బుజ్జిరెడ్డి,మాజీ ఎంపీటిసి, స్వప్నచందు యాదవ్,5వార్డు మెంబర్ కారే రాజు యాదవ్,బూర్గుల యాదయ్య,వేణు కమ్మరి ఆనంద్, కల్లేపల్లి నరేష్, కేషమోని,రమేష్, ఐనాల కృష్ణయ్య, తదితరులు ఘనంగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రతాప్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ జగదీష్ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేసిన నాయకుడు చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అని ప్రతి ఒక్కరికీ ఎలాంటి సమస్య వచ్చిన అండగా నిలబడతాడు అని అన్నారు. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గ అభివృద్ధి,అనేక రంగాల్లో అభివృద్ధికి విశేష కృషి చేశారని గుర్తు చేశారు. ప్రజలతో ఎల్లప్పుడూ ఆత్మీయంగా మెలుగుతూ వారి కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలిచిన నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.జన్మదిన సందర్భంగా ప్రతాప్ రెడ్డి సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండి భవిష్యత్తులో మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని అన్నారు.ఈ సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు, స్థానిక నాయకులు కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం ప్రతాప్ రెడ్డి సేవలను కొనియాడుతూ ఆయన నాయకత్వం మరింత బలపడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతినిధులు, పెద్దలు,మహిళా నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా జరిగింది.

# అనుమతులు లేకుండా క్లినిక్ నిర్వహిస్తున్న ఆర్ఎంపీపై కేసు..

## వైద్య పరికరాలు స్వాధీనం.. నిందితుడి అరెస్టు..



**నాగోల్,(ప్రజావినికిడి):**
నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అజయ్‌నగర్‌లో ఎలాంటి చట్టబద్ధమైన అనుమతులు లేకుండా క్లినిక్ నిర్వహిస్తూ, ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీపై పోలీసులు కేసు నమోదు చేశారు.పోలీసుల వివరాల ప్రకారం.. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు అజయ్‌నగర్‌లోని సాయి సాత్విక్ క్లినిక్ పై తనిఖీ నిర్వహించారు. అక్కడ క్లినిక్ నిర్వహిస్తున్న అకుల కిషోర్ కుమార్ (44)ను విచారించగా,క్లినిక్ లేదా మెడికల్ షాప్ నిర్వహించేందుకు అవసరమైన ఎలాంటి చట్టబద్ధమైన అనుమతులు తన వద్ద లేవని తేలింది. అయినప్పటికీ ప్రజలకు వైద్య చికిత్స అందిస్తూ వారి నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.తనిఖీల్లో క్లినిక్ నుంచి స్టెతస్కోప్, బీపీ చెకింగ్ మెషీన్,రెండు థర్మామీటర్లు,40 సిరంజీలు, ప్రిస్క్రిప్షన్ బుక్, ఎనిమిది ఇంజెక్షన్లు,రెండు కత్తెరలు,ఐడీ కార్డు,మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.నిందితుడిని అదుపులోకి తీసుకుని స్వాధీనం పంచనామా పూర్తి చేసి,స్వాధీనం చేసుకున్న వస్తువులతో పాటు నాగోల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే విధంగా ఎలాంటి అనుమతులు లేకుండా వైద్య సేవలు అందించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**ఫరూక్ నగర్ మండల్ దూసకల్ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు 4వ వార్డు సభ్యుడు, ఎండి ఖాజపాషా,6వ వార్డు సభ్యుడు లింగారం మహేష్, చాకలి లక్ష్మయ్య, ఎండి. ఫయాజ్,ఎండి హర్షద్,అశోక్ ముదిరాజ్ ,నాగేష్ ఎండి.నయుం, ఎండి. ఇమ్రాన్,కమ్మరి శివకుమార్,ఎస్ కె హర్షద్,ఆటో ఫయాజ్ ఎండి సమ్మద్,ఎస్ కె ఇర్ఫాన్,సాయి అభిమానులు, పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి,మిఠాయి పంచుతూ ఘనంగా జన్మదిన వేడుకలు జరిపారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు అభిమానులు మాట్లాడుతూ, అన్న అంటే నేను ఉన్నాను అంటూ చిరు నవ్వుతో పలకరించే వాడు ప్రతి ఒక్కరి ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రతాప్ రెడ్డి ఎల్లప్పుడూ ముందుండి సేవలందించాలని నియోజకవర్గ అనేక రంగాల్లో ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ప్రజలతో మమేకమై పనిచేసే నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక


### కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా

## బండారు శ్రీశైలం కురుమ నియామకం



**ఎల్బీనగర్,జులై 7(ప్రజావినికిడి):**కురుమ యువ చైతన్య సమితి ఎల్బీనగర్ ఉపాధ్యక్షులుగా సేవలందించిన బండారి శ్రీశైలంను రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు కుండే వెంకటేష్ నియామక పత్రాన్ని అందజేశారు. బండారు శ్రీశైలం కురుమ యువ చైతన్య సమితిలో చురుకుగా పాల్గొంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు అందించడం వల్ల తనను గుర్తించి రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా నియమించడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షుడు పేర్కొన్నారు.తమ సేవలను రాష్ట్రస్థాయిలో వినియోగించుకోవాలని రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం చేశారు. ఈ సందర్భంగా బండారి శ్రీశైలం మాట్లాడుతూ, సంఘ బలోపేతానికి కురుమ సామాజిక వర్గ అభివృద్ధికి తోడ్పడుతానని తెలిపారు.తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా తనను నియమించడం పట్ల రాష్ట్ర అధ్యక్షులు కుండే వెంకటేష్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి రావుల ఐలయ్య కురుమ, ఎల్బినగర్ అధ్యక్షులు కాల్నే మల్లేశం కురుమ పాల్గొన్నారు.

## రోడ్డు దాటుతుండగా వ్యక్తిని ఢీకొట్టిన బైక్

### ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి





**శంషాబాద్, (ప్రజావినికిడి):** రోడ్డు దాటుతున్న ఓ వ్యక్తి ని బుల్లెట్ బండి ఢీకొట్టడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిధిలోని పెద్ద తూప్రా గ్రామానికి చెందిన డి శ్రీనివాస్ వయస్సు 49, జూన్ 6వ తేదీన రాత్రి 8 గంటల ప్రాంతంలో అదే గ్రామంలోని బంధువుల ఇంటికి ఫంక్షన్ కు వెల్లి ఇంటికి వస్తుండగా రోడ్డు దాటుతుండగా గ్రామ కమాన్ వద్దకు వెళ్లగానే అదే సమయంలో తిమ్మాపూర్ నుండి మహేశ్వరం వైపు వెళ్తున్న (టిఎస్ 07 జేవి 9142)గల బైక్ డ్రైవర్ తన వాహనాన్ని అతివేగంగా నిర్లక్ష్యంగా నడుపుకుంటూ వచ్చి శ్రీనివాస్ ను టక్కరి ఇవ్వగా అతను రోడ్డుపై పడటంతో తలకు, కడుపు భాగాన తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం శంషాబాద్ లిమ్స్ ఆసుపత్రికి తరలించారు. మరలా అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని గాంధీ హాస్పిటల్ కి తీసుకెళ్లగా అక్కడ డ్యూటీ డాక్టర్లు శ్రీనివాస్ పరీక్షించి జూన్ 7న మధ్యరాత్రి 1:34 గంటల ప్రాంతంలో చనిపోయాడని నిర్ధారించారు.ఇట్టి ఆక్సిడెంట్ కి కారణమైనటువంటి బైక్ డ్రైవర్ భానూరి విజయ్ పై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవాలని వారి కుటుంబసభ్యులు ఫిర్యాదు చేయగా ఇట్టి విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్‌చెక్కుల పంపిణీ..

### లబ్ధిదారులకు అందజేసిన బీఆర్ఎస్ నాయకులు..





**షాద్ నగర్,(ప్రజావినికిడి):** ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసుతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను షాద్ నగర్ నియోజకవర్గం లోని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు.షాద్ నగర్ పట్టణానికి చెందిన మంగమ్మ, విజయలక్ష్మి,కవిత,ప్రేమ్ కుమార్,సాయికుమార్,యాదగిరి, విజయ్ శర్మ, ఫరూఖ్‌నగర్ మండలంలోని పులిచెర్లకుంట తండాకి చెందిన కొర్ర హిరి,కొర్ర బాబు,మొగిలిగిద్ద గ్రామానికి చెందిన ఆశమోని మంగమ్మ,జరీనా బేగం,అలాగే కొత్తపేట శృతి కీర్తన,ఎలికట్ట గ్రామానికి చెందిన జి.లింగం తదితరులకు మంజూరైన చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో శేరిగూడ మాజీ సర్పంచ్ ప్రశాంత్ రెడ్డి,మొగిలిగిద్ద మాజీ ఎంపిటిసి రాధకృష్ణ,పులిచర్ల కుంట ఉపసర్పంచ్ గణేష్,నాయకులు శేరి శ్రీనివాస్ రెడ్డి దినేష్ సాగర్,అనుమరి రాజు,గోపాల్ గౌడ్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## 7 నుండి 8 ఎకరాల వరకు రైతుభరోసా నిధుల జమ

### 7 రోజుల్లోనే రైతుభరోసా కింద 7750.45 కోట్లు

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్,జూలై7 (ప్రజావినికిడి):** రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా పథకం కింద 7 వ విడతలో 7 నుండి 8 ఎకరాలకు వరకు సాగుభూమి కలిగిన రైతుల ఖాతాల్లో రూ. 259.73 కోట్లను నేరుగా జమ చేసినట్లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఈ విడతలో 58,831 మంది రైతులు, 4.32 లక్షల ఎకరాల సాగుభూమికి సంబంధించిన రైతుభరోసా సాయాన్ని పొందారని మంత్రి తెలిపారు.

ంత్రి తుమ్మల మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విడతల వారీగా రైతుభరోసా నిధులను విడుదల చేస్తున్నామని, ఇప్పటికే 6 దశలలో 7 ఎకరాల వరకు భూమి కలిగిన రైతులకు నిధులు విడుదల చేయగా, ఈ రోజు 7 నుండి 8 ఎకరాల వరకు భూమి కలిగిన రైతులందరికీ రైతుభరోసా సాయం అందించమన్నారు. ప్పటివరకు రైతుభరోసా పథకం కింద మొత్తం 68.96 లక్షల మంది రైతులకు, 129.17 లక్షల ఎకరాల సాగుభూమికి సంబంధించి రూ.7750.45 కోట్ల సహాయాన్ని ప్రభుత్వం విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు. రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి రైతుకు రైతుభరోసా అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు.

# అఖిలపక్షం ఏర్పాటు కావాలి..

### షాద్ నగర్ సీనియర్ నేత తాండ్ర కాశీనాథ్ రెడ్డి.. - సిద్ధాపూర్ వ్యవహారంపై కీలక వ్యాఖ్యలు..

### రాజకీయాలకతీతంగా ముందుకు సాగితేనే పరిష్కారం..



**షాద్ నగర్,(ప్రజావినికిడి):** ఏదైనా సమస్య వచ్చినప్పుడు కలిసికట్టుగా అందరూ కలిసి ఐక్యమత్యంతో సమస్య సాధనకు కృషి చేయాల్సిన అవసరం ఉంటుందని, రాజకీయాలకు వెళ్లి కటువుగా మాట్లాడడం, ఇతరులను దూరం పెట్టే ప్రయత్నం చేయడం, సమస్యను రాజకీయం చేసి జఠిలాం చేయడం తప్ప పరిష్కారం లభించే అవకాశాలు ఉండవని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తాండ్ర కాశీనాథ్ రెడ్డి స్పష్టం చేశారు.సిద్ధాపూర్ వ్యవహారంపై ఆయన ప్రత్యేకంగా స్పందించి మాట్లాడారు. తాజా పరిణామాలపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. జరుగుతున్న వ్యవహారంలో పార్టీలకు అతీతంగా అందరూ సమానంగా సమస్య పరిష్కారం కోసం పాటుపడాలంటే అఖిలపక్షం ఏర్పాటు కావాలని తద్వారా సమస్యలు పరిష్కరించుకోవడానికి ప్రయత్నం చేయాలని తెలిపారు. ప్రస్తుతం సమస్య పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అవసరం ఎంతో ఉందని ఆయన ద్వారా ప్రభుత్వంతో సమస్య సాధనకు కృషి చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. రాజకీయంగా ఆందోళనలో విభజించి మాట్లాడడం అవసరం లేని విమర్శలు చేయడం ప్రజలకు ఈ కార్యక్రమానికి మధ్య ఎమ్మెల్యేకు దూరం పెట్టే ప్రయత్నం చేయడం వల్ల నష్టం తప్ప ఒరిగేది ఏమీ లేదని ఆయన తెలిపారు. అసలు అక్కడ డంపింగ్ యార్డ్ అవకాశం ఏ లేదని ఏకో పార్క్ ఏర్పాటు కోసం ప్రశీలనలు జరుగుతున్నాయని అయితే సమస్య పక్కదారి పట్టే విధంగా వాస్తవాలు తెలుసుకోకుండా రాజకీయం చేయడం సబబు కాదని హితవు పలికారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సిద్ధాపూర్ వ్యవహారంపై ప్రజలతో మమేకమై వారి అభిప్రాయాలను గౌరవించి ప్రభుత్వంతో ఈ ప్రాజెక్టు రాకుండా అడ్డుకునేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నారన్న విషయాన్ని ప్రజలు మరవకూడదని సూచించారు. ఎకో పార్క్ డంపింగ్ యార్డ్ ఏవైనా సరే ప్రజా ఆమోదానికి విరుద్ధంగా ఉండకూడదు అన్నదే ఎమ్మెల్యే అభిమతమని ఆయన తెలియజేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను పొలిటికల్ గా టార్గెట్ చేసి అవమానించడం వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆక్షేపనీయమని ప్రజాస్వామ్యంలో ఇలాంటి పద్ధతులు వ్యవహారాలు ప్రజలను మెప్పించగలరని కాశీనాథ్ రెడ్డి అన్నారు. సిద్ధాపూర్ వ్యవహారానికి కాంగ్రెస్ పార్టీ అదేవిధంగా నాయకులు ఎమ్మెల్యే అందరూ వ్యతిరేకంగానే ఉన్నారని దీనిని ప్రజలు గమనించాల్సిన అవసరం ఉందన్నారు. అనవసరమైన రాద్ధాంతం చేయకుండా అఖిలపక్షం ఏర్పాటు కావాలని ఆయన సూచించారు.

# 'డైలీ షటిల్స్' ను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్,మధుయాష్కి..







**హైదరాబాద్,(ప్రజావినికిడి):**సాఫ్ట్వేర్ ఉద్యోగుల కోసం శ్రీనివాస ట్రావెల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'డైలీ షటిల్స్ ' సర్వీసెస్ ను రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ మంగళవారం ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు. జూబ్లీహిల్స్ లోని జేఆర్సీ కన్వెన్షన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో.. బటన్ నొక్కి డైలీ షటిల్స్ ఆన్లైన్ సేవల యాప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 2047 విజన్ డాక్యుమెంటరీలో రవాణా శాఖ కూడా కీలకమన్నారు. ఇందులో భాగంగా ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించడం ఎంతో ప్రాముఖ్యతతో కూడుకున్నదన్నారు.ప్రైవేట్ సంస్థలు రవాణా సేవలు అందించేందుకు ముందుకు రావటం అభినందనీయం అన్నారు.అయితే ఆర్టీఏ నిబంధనలు పాటించాలని సూచించారు. కాలుష్య నివారణ కోసం ఎలక్ట్రికల్ వెహికల్స్ ను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. మధుయాష్కి మాట్లాడుతూ, హైదరాబాదులో రోజూ లక్షలాదిమంది ఐటీ ఉద్యోగులు ప్రయాణాలు చేస్తున్నారని, వారికి షటిల్ సర్వీసెస్ ఎంతో ఉపయోగపడతాయని సూచించారు. ఒక్క షటిల్ సర్వీసెస్ బస్సులో 40 మంది ప్రయాణించడం ద్వారా..దాదాపు 20 కార్లను రోడ్లపైకి రానివ్వకుండా నివారించగలమని పేర్కొన్నారు. కాలుష్యం కూడా తగ్గుతుందని పేర్కొన్నారు. జరుగుతున్న సంఘటనల దృష్ట్యా సీసీ కెమెరాలు,జీపీఎస్ తదితర జాగ్రత్తలతో సేఫ్టీ, సెక్యూరిటీ ఉండేలా సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జేటీసీ రమేష్, టీపీసీసీ స్పోక్స్ పర్సన్ సయ్యద్ నిజాముద్దీన్, శ్రీనివాస ట్రావెల్స్ అధినేత శ్రీనివాస్, వీరభద్ర ట్రావెల్స్ అధినేత వెంకటేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, నాయకులు కొండోజు శ్రీనివాస్, దాము మహేందర్ యాదవ్,రేణు గౌడ్,రజిని రావు,అక్కనపల్లి రాజేశ్వరి,విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కడియం శ్రీహరిపై రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేసిన కొండా సురేఖ




జూలై 7 (ప్రజావినికిడి): మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే కడియం శ్రీహరి మధ్య ఆధిపత్య పోరు కాంగ్రెస్ పార్టీలో దుమారం రేపుతోంది. కడియం శ్రీహరిపై ఏకంగా సీఎం రేవంత్ రెడ్డికి కొండా సురేఖ ఫిర్యాదు చేయడం చర్చనీయాంశంగా మారింది. దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి అయిన తనకే కనీస సమాచారం ఇవ్వకుండా... ఆ శాఖ ఉన్నతాధికారులతో కడియం ఏకంగా అధికారిక సమీక్ష నిర్వహించారంటూ మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రోటోకాల్ ఉల్లంఘనపై ఆమె నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మూడు పేజీల లేఖ రాస్తూ అధికారికంగా ఫిర్యాదు చేశారు. కడియం శ్రీహరి ప్రభుత్వ పరిపాలనా విధానాలను, మంత్రిగా తన అధికార పరిధిని పూర్తిగా బేఖాతరు చేశారని ఆమె సీఎం దృష్టికి తీసుకెళ్లారు.
దేవాదాయ శాఖకు సంబంధించిన పరిపాలన, కీలక నిర్ణయాలు, అధికారిక సమీక్షలన్నీ పూర్తిగా సంబంధిత శాఖా మంత్రి పరిధిలోకే వస్తాయని కొండా సురేఖ స్పష్టం చేశారు. కానీ, ఎమ్మెల్యే కడియం శ్రీహరి దేవాదాయ శాఖ డైరెక్టర్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులను పిలిపించుకుని... దేవాలయాల అభివృద్ధి, నిధుల కేటాయింపులు, మాస్టర్ ప్లాన్ల రూపకల్పన, భూముల పరిరక్షణ వంటి అంశాలపై సమీక్ష చేశారని లేఖలో మండిపడ్డారు. అంతేకాకుండా అధికారులకు డెడ్‌లైన్లు కూడా పెట్టడం పరిపాలనా పరంగా తీవ్ర అభ్యంతరకరమని, ఇది ప్రభుత్వ 'రూల్స్ ఆఫ్ బిజినెస్' స్ఫూర్తిని నిలువునా ఉల్లంఘించడమేనని తేల్చిచెప్పారు.రాజకీయాల్లో ఎంతో అనుభవం ఉన్న కడియం శ్రీహరికి... శాఖా పరమైన నిర్ణయాలు మంత్రి ఆధ్వర్యంలోనే జరగాలనే కనీస విషయం తెలియదా అని కొండా సురేఖ నిలదీశారు. తనను పూర్తిగా పక్కనపెట్టి ఇలాంటి సమీక్షలు చేయడం ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థలో చెడు సంప్రదాయానికి దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇవి అధికార యంత్రాంగంలో తీవ్ర అయోమయానికి కారణమవుతాయన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా, కడియం శ్రీహరి నుంచి వివరణ కోరాలని... అలాగే పార్టీ క్రమశిక్షణా కమిటీ ద్వారా విచారణ జరిపించి ఆయనపై తగిన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని కొండా సురేఖ కోరారు

## గురుకులాల్లో పరిశుభ్రతకు పెద్దపీట

### మెనూ ప్రకారం ఆహార సరఫరా

### అధికారులతో సమీక్షలో మంత్రి పొన్నం



**హైదరాబాద్,జూలై7 (ప్రజావినికిడి):** : గురుకులాలు, హాస్టళ్లలో క్లీన్ అండ్ గ్రీన్‌కు ప్రాధాన్యం ఇవ్వాలని ఉన్నతాధికారులకు రోడ్డు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. మంగళవారం ఆయా శాఖల ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ మెనూ తప్పనిసరిగా అమలు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. విద్యార్థుల సంక్షేమంపై డీబీసీవోలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. బీసీ స్టడీ సర్కిల్స్ బలోపేతానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇతర రాష్ట్రాల స్టడీ సర్కిల్స్ విధానాలపై అధ్యయనం చేయాలని ఆదేశించారు. జూలై 16 నుంచి కులవృత్తుల మేళా.. అన్ని కులాలకు సమాన అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్‌తో బీసీలకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. ఎకనామిక్ సపోర్ట్ స్కీమ్స్‌పై సమగ్ర అధ్యయనం చేయాలని అధికారులను కోరారు. ఐటీ, ఐఐఎం విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల పంపిణీపై ఈ సందర్భంగా అధికారుల నుంచి మంత్రి నివేదిక కోరారు. గురుకులాలు, హాస్టళ్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని అధికారులను మంత్రి పొన్నం ఆదేశించారు. కుట్టు మిషన్ పథకం అమలుకు సమగ్ర మార్గదర్శకాలు రూపొందించాలని సూచించారు. కాటమయ్య రక్షణ కవచాల కిట్ల పంపిణీ వెంటనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

